బాధిత కుటుంబాలకు దావ వసంత పరామర్శ

పరామర్శిస్తున్న వసంత

జగిత్యాల రూరల్, జూలై 22: జగిత్యాల పట్టణం 11వ వార్డు కౌన్సిలర్ బా లె ల తాశంకర్ తల్లి భీమరామ్మ అనారోగ్యం తో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసం త పరామర్శించారు. తాటిపల్లికి పాయికారి సురేశ్, తిప్పన్నపేటకు చెందిన సుమలత మృతి చెందగా బాధిత కుటుంబాలను ప రామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపా రు. అధైర్యపడవద్దని అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అర్బన్ మండల మాజీ ఎం పీపీ ము లా సపు లక్ష్మి, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కా ర్యదర్శి ఆనందరావు, బీఆర్ఎస్ నాయ కులు ఆంజనేయులు, గంగారెడ్డి, హన్మం త్‌రెడ్డి, జలంధర్, ప్రతాప్, అభి, శ్రీకాం త్, విక్రమ్ తదితరులు ఉన్నారు.

కలెక్టర్ సత్యప్రసాద్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న ఆశ కార్యకర్తలు

ఎన్నికల హామీలు నెరవేర్చాలి

- కలెక్టరేట్ ఎదుట ఆశ కార్యకర్తల నిరసన
- కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పణ

జగిత్యాల, జూలై 22: కాంగ్రెస్ ఎన్ని కల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆశ కార్యకర్తలు డిమాండ్ చేశారు. సోమవా రం జగిత్యాల కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. అనంతరం కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వా రు మాట్లాడుతూ పెరుగుతున్న ధరల కు అనుగుణంగా వేతనాలను రూ.18 వే లకు పెంచాలని, ప్రతి నెలా 2న పారితో షకం చెల్లించాలని, ఇన్సూరెన్సు రూ. 50 లక్షలకు పెంచాలని, ఏఎన్ఎం, జీఎన్ఎం ప్రమోషన్ కల్పించాలని, వెయిటేజీ మా ర్కులు కేటాయించాలని, బీపీ, షుగర్ టె స్ట్‌లు, ఎన్‌సీడీ, అబా కార్డ్స్ తదితర ఏ ఏ ఎన్ఎంల పనులను చేయించవద్దని డి మాండ్ చేశారు. జూలై 21 నుంచి డిసెం బర్ వరకు 6 నెలల పీఆర్సీ ఏరియర్స్, ఎన్నికల విధులు నిర్వహించిన వారికి డబ్బులు వెంటనే చెల్లించాలని కోరారు. కార్యకర్తలు ఇందురి సులోచన, భాగ జయలక్ష్మి, విజయలక్ష్మి, జీవలక్ష్మి, లత, మమత, దివ్య, వసంత, జ్యోతి ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం

- కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల
- 28 మందికి రూ. 7.12 లక్షల విలువైన చెక్కుల పంపిణీ

కోరుట్ల: మహిళలకు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్

కోరుట్ల, జూలై 22: ఆపదలో చిక్కుకున్న నిరుపేదలకు సీఎం సహాయనిధి పథకం వరంలాంటిదని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో సోమవారం 28 మందికి మంజూరైన రూ. 7.12 లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశా రు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వివిధ ఆనారోగ్య సమస్యలతో బాధపడు తూ ప్రైవేట్ దవాఖానల్లో చికిత్స చేయించు కున్నవారు ఆర్థిక సాయం కోసం సీఎం రి లీఫ్ ఫండ్ పథకానికి దరఖాస్తు చేసుకోవాల ని సూచించారు. బీఆర్ఎస్ మండలాధ్య క్షుడు దారిశెట్టి రాజేశ్, పట్ట ణ మైనార్టీ అధ్య క్షుడు ఫహీమ్, మాజీ ఎం పీపీ తోట నారా యణ, కౌన్సిలర్లు పేర్ల స త్యం, పోగుల ఉమారాణి, నాయకులు చీటి వెంకట్రావు, సింగిరెడ్డి నారాయణరెడ్డి, ము రళి, రాజేశం, కృష్ణంరాజు, గంగాధర్, మోసీన్ ఉన్నారు.

సత్వర పరిష్కారానికి చర్యలు

మెట్‌పల్లి,జూలై 22: వార్డుల్లోని సమస్యల ను సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాల ని బల్దియాఅధికారులను కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ ఆదేశించారు. సో మవారం మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ జనరల్ మీటింగ్‌కు ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. డ్రైనేజీలను ఎప్పటికప్పు డూ శుభ్రం చేయాలని సూచించారు. అంత కు ముందు పలువురు కౌన్సిలర్లు తమ వా ర్డుల్లోని సమస్యలను సమావేశంలో ప్రస్తా వించారు. అనంతరం సమావేశంలో ప్రవేశ పెట్టిన 27 అంశాలతో కూడిన ఎజెండాను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. బ దిలీపై వెళ్తున్న పలువురు ఉద్యోగులను శాలు వాతో సత్కరించారు. కమిషనర్ మోహన్, వైస్‌చైర్మన్ చంద్రశేఖర్‌రావు ఉన్నారు.

చెక్కుల పంపిణీ

రాయికల్, జూలై 22 : మండలంలోని పలువురు లబ్దిదారులకు ఎమ్మెల్యే సం జయ్‌కుమార్ పంపిణీ చేశారు. శ్రీరామ్ నగర్‌కి చెందిన ఏ లక్ష్మణ్‌కు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన రూ. 25,500 చెక్కు, వీరాపూర్‌కు చెందిన ఎస్.రాజవ్వకు 11 వేల, ఎన్ అఖిల్ కు మార్‌కి మంజూరైన 11 వేలు, అల్లీపూ ర్ కు చెందిన డీ దుబ్బరాజుకు మంజూ రైన రూ.5 వేల చెక్కులను జగిత్యాల ఎమ్మెల్యే క్యార్టర్స్‌లో అందించారు.

మైనార్టీ అంగన్‌వాడీలు ఏర్పాటు చేయాలి

జగిత్యాల, జూలై 22 : ముస్లిం పిల్ల లకు ఉర్దూ మీడియం అంగన్‌వాడీ సెం టర్లు ఏర్పాటు చేయాలని మీర్‌ఖా జీం అలీ ప్రభుత్వాన్ని కోరారు. సో మవా రం ఒక ప్రకటన విడుదల చేశారు. తె లంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 32 వేల సెం టర్లు ఉండగా ఇందులో ఒక్క కేం ద్రం కూడా ఉర్దూ మీడియంలో నిర్వహించ కపోవడం బాధాకర మన్నారు.

జిల్లా సంక్షేమ అధికారిగా బోనగిరి నరేశ్

జగిత్యాల రూరల్, జూలై22: జిల్లా సంక్షేమ అధికారిగా వెటర్నరరీ డిపార్ట్ మెంట్ సహాయ సంచాలకులుగా పని చేస్తున్న బోనగిరి నరేశ్‌కు సోమవారం పూర్తి బాధ్యతలను కలెక్టర్ సత్యప్ర సాద్ అప్పగించారు. ఇప్పటి వరకు ధ ర్మపురి సీడీపీవో వాణిశ్రీ జిల్లా సంక్షేమ అధికారిగా ఇన్‌చార్జిగా వ్యవహరిం చారు. కాగా నరేశ్ కలెక్టరర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అంద జేశారు. సహోద్యోగులు ఆయనను అభి నందించారు.

చికిత్స పొందుతూ యువతి మృతి

రాయికల్, జూలై 22: మండలం లోని అయోధ్యకు చెందిన నందగిరి శివాని (18) డిగ్రీ పరీక్షలో ఫెయిల్ కా వడంతో మనస్తాపం చెంది ఈ నెల 6న పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నం చేసింది. హైదరాబాద్‌లోని నిమ్స్ దవాఖానలో చేర్పించారు. అయి తే సోమవారం తిరిగి జగిత్యాల దవా ఖానకు తీసుకువస్తుండగా మార్గమ ధ్యంలో మరణించిందని ఎస్ఐ అశోక్ తెలిపారు. మృతురాలి తండ్రి నం దగిరి గంగారాం ఫిర్యాదు మేరకు కేసు న మోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కాగా బాధిత కు టుంబాన్ని జగిత్యాల ఎమ్మెల్యే సంజ య్ కుమార్, ఎమ్మెల్సీ టీ జీవన్‌రెడ్డి ప రామర్శించి సానుభూతి తెలిపారు.

ఆలయ భూములను కాపాడాలని వినతి

కోరుట్ల, జూలై 22: పట్టణంలోని అయిలాపూర్ రోడ్డులో ఉన్న వేంకటేశ్వ రస్వామి ఆలయ భూములు కాపాడా లని పట్టణ 31వ వార్డు కౌన్సిలర్ పెండెం గణేశ్ కలెక్టర్ సత్యప్రసాద్‌కు ప్రజావాణిలో సోమవారం వినతి పత్రం అందజేశారు. అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

తైక్వాండోలో ప్రతిభ చూపిన విద్యార్థికి అభినందన

శివమణిని అభినందిస్తున్న వెంకటేశ్

కోరుట్ల, జూలై 22: జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు పట్టణానికి చెందిన కోరుట్ల పబ్లిక్ స్కూల్ విద్యార్థి కాసుల శివమణి ఎంపికయ్యారు. ఇటీవల మం చిర్యాలలో జరిగిన రాష్ట్ర స్థాయి తై క్వాండో పోటీల్లో సత్తా చాటిన విద్యా ర్థిని పాఠశాల కరస్పాండెంట్ గుజ్జేటి వెంకటేశ్ జ్ఞాపిక అందించి అభినంద నలు తెలిపారు. ఇక్కడ కోచ్ న్యాయ నంది రమేశ్ ఉన్నారు.

కలెక్టర్‌కు వినతి

కొడిమ్యాల, జూలై 22: పెండింగ్ వేతనాలు చెల్లించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ వర్క ర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కోమ టి చంద్రశేఖర్ అధ్వర్యంలో సోమవా రం ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతి పత్ర ం సమర్పించారు. ఇక్కడ కార్మికులు పులి మల్లేశం, వంగ రాజేశం, కోరెపు మల్లేశం, జంగిలి ఎల్లయ్య, గర్షకుర్తి రా జు, పర్షరాములు, అంజన్న ఉన్నారు.

జాతీయ పతాక స్వీకరణ దినోత్సవం

ధర్మపురి,జూలై22: ధర్మపురి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం జాతీయ పతాక స్వీకరణ దినోత్సం ని ర్వహించారు. పట్టణంలోని శ్రీవాణి వి ద్యాలయంలో ధర్మపురి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు రాపర్తి నర్సయ్య విద్యార్థు లకు జాతీయ పతాకాలను పంపిణీ చే శారు. కరస్పాండెంట్ గట్ల శ్రీనివాస్, లయన్స్ క్లబ్ కార్యదర్శి స్తంభంకాడి రమేశ్, జడ్‌సీ ఇందారపు రామకృష్ణ, డీసీ జక్కు రవీందర్, చుక్క భీమరాజు, రవీందర్ ఉన్నారు.

సమస్యల సత్వర పరిష్కారానికే ప్రజావాణి

- కలెక్టర్ బీ సత్య ప్రసాద్

ప్రజావాణిలో అర్జీదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల, జూలై 22: ప్రజాసమస్యల స త్వర పరిష్కారానికే ప్రభుత్వం ప్రజావాణి నిర్వహిస్తున్నదని కలెక్టర్ బీ సత్యప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో సమర్పించే అర్జీలను ప్రాధాన్యతాక్రమంలో ప రిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సో మవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్లు పీ రాంబాబు, గౌతంరెడ్డితో కలిసి దరఖాస్తు లు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు అర్జీలను పెం డింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడూ క్లి యర్ చేయాలన్నారు. కాగా ప్ర జావాణికి 37 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని వెల్లడించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో హన్మంతరావు ఉన్నారు.

ఇన్నోవేటర్‌తో ఆవిష్కర్తలకు ప్రోత్సాహం

గ్రామీణ ఆవిష్కర్తలను ప్రోత్సహించేం దుకే ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమా న్ని నిర్వహిస్తున్నామని కలెక్టర్ సత్య ప్రసా ద్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో వివిధ శాఖల అధికారులతో కలిసి 'ఇంటిం టా ఇన్నోవేటర్-2024'పై అవగాహన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అద్భుతమైన ప్రాజెక్టులు రూపొందించిన వారి నుంచి ఆవిష్కరణలను స్వీకరించి ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్త మ ఆవిష్కరణలకు అవార్డులు అందిస్తా మని పేర్కొన్నారు. ఆవిష్కర్తలు దరఖాస్తు లను నేరుగా వాట్సాప్ ద్వారా 910067 8543 పంపించవచ్చని, ఆవిష్కర్త పేరు, వయసు, ఫోటో, వృత్తి, చిరునామా, ఆవి ష్కరణ పేరు, 100 పదాలతో వివరణ, హై రెజల్యూషన్ కలిగిన నాలుగు ఫొటో లు, రెండు వీడియోలు ఆగస్టు 3లోగా పం పించాలని కోరారు. కార్యక్రమంలో అద నపు కలెక్టర్ గౌతమ్, డీఈవో జగన్మోహన్ రెడ్డి, సైన్స్ అధికారి రాజశేఖర్, జిల్లా ఇం టర్మీడియట్ అధికారి నారాయణ, బీసీ వేల్ఫేర్ ఆఫీసర్ సాయిబాబా, మైనార్టీ అధి కారి చిత్రు, ఏడీఎం మమత, జిల్లా ఇన్నో వేషన్ కోఆర్డినేటర్ జలంధర్ తదితరులు ఉన్నారు.

కలెక్టరేట్‌లో గ్రీవెన్స్‌సెల్ ఏర్పాటు

- రుణమాఫీ కానివారు దరఖాస్తు చేసుకోవాలి
- కలెక్టర్ సత్యప్రసాద్

జగిత్యాల టౌన్, జులై 22: లక్షలోపు రుణం తీసుకుని మాఫీ కాని రైతుల కోసం కలెక్టరేట్‌లో గ్రీవెన్స్‌సెల్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ సత్యప్రసాద్ తెలిపారు. సోమ వారం కలెక్టర్ ఆడిటోరియంలో విలేకరుల సమావే శం నిర్వహించి మాట్లాడా రు. ప్రభుత్వం జ గిత్యాల జిల్లాలో 39,523 మంది రైతుల ఖాతాల్లో రూ. 207 కోట్లను జమ చేసింద న్నారు. ఆగస్టు 15లోగా రెండు లక్షల రుణ మాఫీ జరుగు తుందన్నారు. రుణమాఫీకి తెల్ల రేషన్ కార్డును ప్రామాణికంగా తీసుకో లేద న్నారు. ఒకటి రెండు బ్యాంకుల్లో ఫిర్యా దులు వచ్చాయని, వాటిని పరిష్కరించినట్లు తెలిపారు. రైతులకు ఎటువంటి సందేహా లు ఉన్నా కలెక్టర్ ఆఫీసులో గ్రీవెన్స్ సెల్‌కు వచ్చి నివృత్తి చేసుకోవాలన్నారు. ఇప్పటి వరకు కేవలం 30 ఫిర్యాదులు మాత్రమే వచ్చాయన్నారు. అవి కూడా ఆధార్‌కార్డు, బ్యాంకు వివరాలు పాస్ బుక్ వివరాలు త ప్పుగా ఉన్న పేర్ల కారణంగా కొందరు రైతు లకు రుణమాఫీ జరగలేదన్నారు. పట్టాదారు పాస్ బుక్స్ లేని రైతులు కూడా సం బంధిత తహసీల్ ఆఫీసు ద్వారా తీసుకోవచ్చన్నా రు. అనంతరం డీఏవో వా ణి మాట్లాడుతూ ఏఈవోలు క్లస్టర్ లెవల్‌లో పనిచేస్తున్నారని, ప్రజాపాలన కేంద్రంలో గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయడం చేశామని వెల్లడించారు. రైతులు ఆందోళన పడాల్సిన అవసరం లేద న్నారు. ప్రభుత్వం రుణమాఫీ కూ డా ప్రతి ఒక్క రైతుకు అందిస్తుందన్నారు. అదేవిధం గా కొత్తగా పాసు పుస్తకాలు పొందిన రైతులు ఆగస్టు 5లోపు రైతు బీమా కుదరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రైతు వేదికల్లో ప్రతి మంగళవారం రైతు నేస్తం నిర్వహిస్తా మన్నారు. రైతులు నేరుగా శాస్త్రవేత్తలతో మాట్లాడానికి అవకాశం ఉంటుందని కలెక్టర్ వెల్లడించారు.

వీధి కుక్కలపై అప్రమత్తంగా ఉండాలి

మెట్‌పల్లి రూరల్, జూలై 22: గ్రామా ల్లోని వీధికుక్కలపై చిన్నారులు, వారి తల్లి దండ్రులు అప్రమత్తంగా ఉండాలని ప్రభు త్వ వైద్యాధికారి డా. కృష్ణవేణి సూ చించా రు. సోమవారం ఆత్మనగర్ ప్రైమరీ స్కూ ల్‌లో చిన్నారులకు అవగాహన కల్పిం చా రు. ఆరుబయట ఒంటరిగా ఆడుకోవద్దని సూచించారు. పెంపుడు కుక్కలకు రాబిస్ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలన్నారు. పంచాయతీ కార్యదర్శి నిజామొద్దీన్, ఏఎ న్ఎం వసంత ఉన్నారు.

నిరుపేద మహిళ వైద్యానికి ఆర్థిక సాయం

మేడిపల్లి, జూలై 22 : మండలంలోని కోం డాపూర్‌కు చెందిన పెండెం భూలక్ష్మి క్యా న్సర్‌తో బాధపడుతున్నది. చికిత్స కోసం ఆమె ఎదు ర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులపై పలువురు సోషల్ మీడియాలో పోస్టు చేశా రు. స్పందించిన అద్నాన్ కార్ వాష్ కంపనీ దుబా య్ సభ్యులు రూ 10 వేల ఆర్థిక సహా యాన్ని సోమవారం భూలక్ష్మికి అంద జేశారు. కువైట్ నుంచి నక్క కిరణ్‌కుమార్ నగదు పంపగా సభ్యులు అందజేశారు.

సెల్‌ఫోన్ అప్పగింత

మెట్‌పల్లి,జూలై22: మెట్‌పల్లికి చెందిన రాచమల్ల అవినాశ్‌కు పోగొట్టుకున్న సెల్‌ఫో న్‌ను సోమవారం మెట్‌పల్లి ఎస్ఐ చిరంజీవి అప్పగించారు. రెండు నెలల కిందట బాధి తుడి సెల్‌ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. బాధి తుడి ఫిర్యాదు మేరకు పోలీసులు సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా సెల్‌ఫోన్‌ను గుర్తించారు.

సత్వర న్యాయం జరిగేలా చూడాలి

బాధితులతో మాట్లాడుతున్న ఎస్పీ అశోక్

జగిత్యాల కలెక్టరేట్, జులై 22: బాధితులకు సత్వర న్యాయం అందేలా ప్రతి పోలీసు పని చేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నా రు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని పోలీసు ప్రధాన కార్యాలయంలో ఎస్పీ సోమవారం గ్రీవెన్స్ డే నిర్వహించారు. వివిధ మండ లాల నుంచి వచ్చిన పలువురు న్యాయం చే యాలంటూ ఎస్పీకి వినతులు అందచేశారు. ఎస్పీ బాధితులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు శాఖను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు చర్య లు చేపట్టామని పేర్కొన్నారు. ప్రతి ఫిర్యా దును క్షేత్రస్థాయిలో పరిశీలించి తగు న్యా యం జరిగేలా చూస్తామన్నారు.

వనమహోత్సవంలో భాగస్వాములు కావాలి

ఊట్‌పల్లిలో మొక్క నాటి నీళ్లు పోస్తున్న విప్ అది శ్రీనివాస్

కథలాపూర్, జూలై 22: ప్రభుత్వం నిర్వహిస్తున్న వన మహోత్సవంలో ప్రజలు భాగ స్వాము లై మొక్కలు నాటాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కోరారు. సోమవారం మండ లంలోని ఊట్‌పల్లిలో గ్రామస్తు లతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ పాటుపడాలన్నా రు. వానకాలం నేపథ్యంలో పారిశుధ్యంపై దృష్టిపెట్టాలని సూచించారు. ఊట్‌పల్లి ప్ర భుత్వ పాఠశాల సమీపంలోని వన నర్సరీతో పాములు, తేళ్లు వస్తున్నాయని వేరే చోట ఏ ర్పాటు చేయాలని యువకులు ఆది శ్రీనివా స్‌కు వినతిప్రతం ఇచ్చారు. అనంతరం పలు పురికి సీఎమ్మార్ఎఫ్ చెక్కులను అందిం చారు. కథలాపూర్, దుంపేట, పోసానిపేట గ్రామాల్లో ఇటీవల మృతిచెందిన బాధిత కుటుంబాలను పరామర్శించారు. కార్యక్ర మంలో ఎంపీడీవో శంకర్, కాంగ్రెస్ మండ లాధ్యక్షుడు కాయితి నాగరాజు, నాయకులు చెదలు సత్యనారాయణ, తొట్ల అంజయ్య, గంగాధర్ సులోచన ఉన్నారు.

కేక్ కట్ చేసి..స్వీట్లు పంచిపెట్టి

మేడిపల్లి: భీమారంలో కేక్ కట్ చేస్తున్న జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు హరిచరణ్‌రావు

మేడిపల్లి, జూలై 22 : భీమారంలో సోమవారం కరీంనగర్ మాజీ ఎంపీ బో యినపల్లి వినోద్‌కుమార్ 65వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, స్వీట్లను పంపిణీ చేశారు. జడ్పీ ఉపాధ్యక్షుడు వోద్దినేని హరిచరణ్‌రా వు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు క్యా తం సత్తి రెడ్డి, నాయకులు ఆదె లక్ష్మీరాజం, పల్లి అ ర్జున్, ఎండీ గాజీపాషా, చెక్కపెల్లి రఘు, బసవరాజుల రాజు, ఎండీ రాజబోస్, పల్లి ధర్మయ్య, ఉదగిరి ఆదిరెడ్డి, నాంపల్లి నర్స య్య, శ్రీను, శేఖర్, నాగయ్య ఉన్నారు.

జగిత్యాల(మల్యాల), జూలై 22: కరీం నగర్ మాజీ ఎంపీ బోయిన్‌పల్లి వినోద్ కుమార్ జన్మదిన వేడుకలు పార్టీ మల్యాల మండలాధ్యక్షుడు జనగామ శ్రీనివాస్ ఆ ధ్వర్యంలో నిర్వహించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ఇందులో విండో చైర్మన్ మ ధుసూదనరావు, మాజీ మండల కో అప్షన్ అజారుద్దీన్, ముత్యంపేట్ మాజీ సర్పంచ్ తిరుపతిరెడ్డి, దేవరాజం కొంక నర్సయ్య, సురేశ్, బలే సంజీవ్, త్రినాథ్, తిరుపతి, సాంగ సత్యం, నర్సింహారెడ్డి, గుడిసె రవి, బుజ్జయ్య, రంజిత్, అరుణ్, మల్లేశం, అజయ్ ఉన్నారు.

కథలాపూర్, జూలై 22: కథలాపూర్‌లో మాజీ ఎంపీ వినోద్‌కుమార్ జన్మదిన వేడు కలు బీఆర్ఎస్ నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ వద్ద కేక్ కట్ చేసి ప్రజలు స్వీట్లు పంపిణీ చేశా రు. బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి, మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, మాజీ జడ్పీ టీసీ నాగం భూమయ్య, నాయకులు గం డ్ర కిరణ్‌రావు, ఎం.డీ రఫీ, గుండారపు గంగాధర్, బద్దం మహేందర్‌రెడ్డి, చెక్కపల్లి రాజ్‌కుమార్, కొత్తపల్లి శ్రీనివాస్, ఏజీబీ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

కొడిమ్యాల, జూలై 22: మండల కేం ద్రంలోని అంగడిబజార్‌లో బీఆర్ఎస్ నా యకులు కేక్ కట్ చేశారు. ఇక్కడ మం డల సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షుడు పును గోటి కృష్ణారావు, బీఆర్ఎస్ మండలాధ్య క్షుడు పులి వెంకటేశంగౌడ్, నాయకులు బోడ్డు రమేశ్, మల్యాల మహిపాల్, అకు నూరి మల్లయ్య, బండి రాజేందర్, సల్మా న్, కాయిత రాజు, కొత్తూరి స్వామి, దు బ్బాక శ్రీనివాస్, చాంద్‌పాషా, చెట్‌పల్లి హరేందర్, చంద్రమోహన్ ఉన్నారు.

రైస్‌మిల్లుల్లో సివిల్‌సప్లయ్ అధికారుల తనిఖీ

కొడిమ్యాల, జూలై 22: మండలంలోని శ్రీరామన్నారాయణ, మణికంఠ అగ్రోటెక్ రైస్ మిల్లుల్లో సోమవారం సివిల్ సప్లయ్, రెవెన్యూ, పోలీస్ అధికారులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీఎంఆర్ వివరా లను పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లయ్ అధికారి వెంకటేశ్వర్‌రావు, మల్యాల సర్కిల్ సీఐ రాజమణి, కొడిమ్యా ల తహసీల్దార్ రాజమణి, సవిల్ సప్లయ్ ఇన్‌స్పెక్టర్ స్వామి తదితరులు ఉన్నారు.

దాశరథి కృష్ణమాచార్యకు ఘన నివాళి

రాయికల్: నివాళులర్పిస్తున్న విద్యార్థులు

జగిత్యాల టవర్ సర్కిల్, జూలై 22 : దాశరథి కృష్ణమాచార్యుల శత జయంతి సందర్భంగా సోమవారం జగిత్యాల కళాశ్రీ సాహితీ వేదిక అధినేత గుండేటి రాజు ఆధ్వ ర్యంలో సోమవారం ఆయనచిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. మద్దెల సరోజన, అయిత అనిత, క టుకం కవిత, లక్కారాజు శ్రీలక్ష్మి, మాడిశెట్టి శ్రీనివాస్, ఓదెల గంగాధర్, డాక్టర్ శ్యామ్ సుందర్, కల్లపెల్లి సరళ, లావణ్య ఉన్నారు.

రాయికల్, జూలై 22: రాయికల్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సోమ వారం ప్రజాకవి దాశరథి కృష్ణమాచార్య శత జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించా రు. దాశరథి చిత్రపటానికి పూలమాలవేసి ని వాళులర్పించారు. ఇన్‌చార్జి హెచ్ఎం పీ రాజ శేఖర్, ఉపాధ్యాయులు జే రాజేశం, చెరుకు మహేశ్వర శర్మ, కే ప్రశాంత్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో గోరింటాకు వేడుకలు

గోరింటాకు పెట్టుకుంటున్న టీచర్లు

కొడిమ్యాల, జూలై 22: మండల కేంద్రం లోని ప్రైమరీ పాఠశాలలో (బాలికలు) సోమవారం గోరింటాకు, బోనాల వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు చేతులను గోరింటాకుతో అలంకరించుకొని సందడి చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యురాలు పద్మారాణి, ఉపాధ్యాయురాళ్లు గీత, పల్లవి తదితరులు ఉన్నారు.

మాటుకుంట కట్టకు తాత్కాలిక మరమ్మతు

కొడిమ్యాల, జూలై 22: మండలంలోని కొడిమ్యాల నుంచి సూరంపేట వేళ్లేదారిలో కోనాపూర్ శివారులోని మాటుకుంట కట్ట వర్షాల కారణంగా కోతకు గురైంది. రాకపో కలు నిలిచిపోయాయి. దీంతో తహసీల్దార్ బడె రాజమణి కోనాపూర్, సూరంపేట , గంగారాం తండా గ్రామాల తాజా మాజీ నాయకులతో మాట్లాడి ట్రాక్టర్లు, ఎక్స్‌కవే టర్ల సాయంతో మట్టిపోయించి మరమ్మతు చేయించారు. అర్‌ఆండ్‌బీ అధికారులతో మాట్లాడి శాశ్వత మరమ్మతులు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐ కరుణా కర్, నాయకులు చెక్కపల్లి స్వామిరెడ్డి, గుగు లోత్ వినోద్‌కుమార్ ఉన్నారు.

న్యాయం చేయాలని కలెక్టర్‌కు ఫిర్యాదు

మేడిపల్లి, జూలై 22 : భీమారం మం డలం వెంకట్రావుపేటకు చెందిన బు డుగ జంగాల కులానికి చెందిన ఓ మైనర్ బాలి కపై వేములవాడలో లైంగిదాడి జరిగింది. అప్పటి కలెక్టర్ యాస్మిన్ భాషా హైదరాబా ద్‌లోని గాంధీ హాస్పిటల్ సిబ్బందితో చికిత్స చేయించారు. దీనిపై కేసు నమోదు చేశారు. కాంప్రమైజ్ కావాలని ఘటనకు బాధ్యులు బాలిక కుటుంబసభ్యులపై ఒత్తిడి తెస్తు న్నారు. దీనిపై సోమవారం ప్రజావాణి లో జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్‌కు మై నర్ బాలిక తల్లిదండ్రులు టీఏవైఎస్ భీ మారం మండలాధ్యక్షుడు బంగారు దీపక్‌తో కలిసి ఫిర్యాదు చేశారు. బాధితురాలికు న్యాయం చేయాలని కోరారు. ఇక్కడ టీఏ వైఎస్ బాధ్యులు ఉన్నారు.

కాలువ స్థలం ఆక్రమణను అడ్డుకోవాలి

మెట్‌పల్లి రూరల్, జూలై 22: ఎస్సారెస్పీ కాకతీయ కాలువ స్థల ఆక్రమణను అధికా రులు అడ్డుకోవాలని వెల్లుల్లకు చెందిన రై తులు కోరారు. సోమవారం కలెక్టరేట్‌లో ప్ర జావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పిం చారు. వెల్లుల్ల శివారులో ఎస్సారెస్పీ కాక తీయ కాలువ ఇరువైపుల స్థలం ఆక్రమణకు గురవుతోందని తెలిపారు. ఓ వ్యక్తి ఆక్రమిం చారని ఆరోపించారు. కలెక్టర్‌కు విన్నవిం చినవారిలో మెట్‌పల్లి పీఏసీఎస్ మాజీ చైర్మన్ మారు మురళీధర్‌రెడ్డి, రైతులు సు ర్కంటి నర్సారెడ్డి, వెల్మ రాజేశ్ ఉన్నారు.

బదిలీ కార్యదర్శికి సన్మానం

గొల్లపల్లి, జూన్ 22: మండలంలోని లొ త్తునూర్ పంచాయతీ కార్యదర్శి నక్క మహే శ్‌ను గ్రామస్తులు, నాయకులు ఘనంగా సన్మానించారు. పుష్పగుచ్ఛాలు అందించి, శాలువా కప్పి అభినందించారు. ఇందులో రేగొండ సత్యనారాయణ, పొన్నం స్వామి, ఆకుల